
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 298 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 14 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 298 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 14 September 2024 PAGES : 8 PRICE : 5/-



## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం

- ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు
- కేదార్ నాథ్ యాత్రకు వెళ్లి చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులు
- ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా మంత్రి లోకేశ్‌కు తెలిపిన బాధితులు
- అందరినీ సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువస్తామని హామీ ఇచ్చిన లోకేశ్

-3లో



## విచారణకు సహకరించండి

- జోగి, అవినాశ్‌కు సుప్రీం ఆదేశం
- జోగి, రమేశ్, దేవినేని అవినాశ్‌లపై అప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న సుప్రీంకోర్టు
- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి కేసుల్లో నిందితులుగా వైసీపీ నేతలు
- 48 గంటల్లో పాస్‌పోర్టులను దర్యాప్తు అధికారులకు సరెండర్ చేయాలన్న న్యాయస్థానం
- అధికారులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

**న్యూఢిల్లీ/అమరావతి**

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, జోగి రమేశ్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. వారు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు విచారణ జరిగింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలిపింది. దర్యాప్తు అధికారుల విచారణకు సహకరించాలని అవినాశ్, జోగి రమేశ్‌లను న్యాయస్థానం - మిగతా3లో



## జగన్‌కు జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నాం

- జగన్‌కు భద్రత పిటిషన్‌పై విచారణ హైకోర్టులో వాయిదా
- ముఖ్యమంత్రి హోదాలో తనకు గతంలో ఉన్న భద్రతను పునరుద్ధరించాలని.. ఈ మేరకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన జగన్
- తాజా భద్రత ముప్పు విశ్లేషణ నివేదిక ఆధారంగా ఆయనకు జడ్ ప్లస్ కొనసాగించాలని సెక్యూరిటీ రివ్యూ కమిటీ సిఫార్సు
- ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు
- తదుపరి విచారణు హైకోర్టు ఈనెల 25కు వాయిదా

# సవాళ్లు.. సమస్యలు

- 90 రోజుల పాలనపై అంచనాలు
- తొలి వంద రోజులు ప్రశాంతంగా జరిగిపోవాలనిఏ ప్రభుత్వమైనా కొరుకుంటుంది
- ఫీల్‌గుడ్ భావన లభించాల నే ఆశిస్తుంది
- వచ్చిన తొలి రోజుల్లోనే ప్రభుత్వం ఏదైనా చేయడం ద్వారా ప్రజల దగ్గర మార్కులు కొట్టే యాలని చూస్తుంది



**విజయవాడ**

కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి.. 90 రోజులు పూర్తయ్యాయి. సాధారణంగా.. తొలి వంద రోజులు ప్రశాంతంగా జరిగిపోవాలనిఏ ప్రభుత్వమైనా కొరుకుంటుంది. ఫీల్‌గుడ్ భావన లభించాల నే ఆశిస్తుంది.వచ్చిన తొలి రోజుల్లోనే ప్రభుత్వం ఏదైనా చేయడం ద్వారా ప్రజల దగ్గర మార్కులు కొట్టే యాలని చూస్తుంది.తద్వారా.. తర్వాత పాలన ఎలా ఉన్నా.. తొలి 100 రోజుల పాలనను చివరి వరకు చెప్పుకొనేందుకు ప్రయత్నిస్తుంది.కానీ, చిత్రంగా గతంలో వైసీపీ సర్కారుకు.. 200 రోజుల తర్వాత.. కరోనా రూపంలో భారీ విపత్తు ఎదురొచ్చిం ది. అప్పటి వరకు సచివాలయాల ఏర్పాటు, వలంటీర్ల నియామకం.. వంటి కార్యక్రమాలతో ఉన్న సర్కారు కు కరోనా రూపంలో వచ్చిన పెద్ద విపత్తు అగ్ని పరీక్షగా మారింది.ఇది ఒకరోజు రెండు రోజుల కాదు.. ఏకం గా ఏడాదిన్నర పాటు ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. దీని నుంచి కోలుకునేలోగానే.. వరదలు.. ఎల్జీ పాలిమర్స్ ఘటన వంటివి ఇబ్బంది పెట్టాయి.ఇక, ఇప్పుడు కూటమి సర్కారుకు కూడా ఇదే తరహా ఇబ్బందులు చుట్టుముట్టాయి. ఆది నుంచి కూడా.. సర్కారుకు ఇబ్బందులు తప్పలేదు. - మిగతా3లో



## నందిగం సురేశ్‌కు పోలీస్ కస్టడీ

- టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో నందిగం అరెస్ట్
- ప్రస్తుతం గుంటూరు జిల్లాలో జైలులో ఉన్న వైసీపీ మాజీ ఎంపీ

## చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఎనిమిది మంది దుర్మరణం
- మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.
- రెండు లారీలను ఢీకొన్న బస్సు...
- మొగిలి ఘాట్ వద్ద ప్రమాదం
- బస్సు తిరుపతి నుంచి బెంగళూరుకు వెళుతుండగా ప్రమాదం



### కూటమి ప్రభుత్వ సారధ్యంలో

## ఏపీ అభివృద్ధి ఖాయం



- ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి
- ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదు
- అమరావతి రాజధాని అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది 2500 కోట్లు నేరుగా నిధులు కూడా గతంలో మంజూరు చేసింది

**విజయవాడ**

ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ( అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో దగ్గుబాటి పురంధేశ్వరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదని తెలిపారు. - మిగతా3లో



## జైలు నుంచి అరవింద్ కేజ్రీవాల్ విడుదల

- సీబీఐ,ఈడీ కేసుల్లో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ అత్యున్నత ధర్మాసనం తీర్పు
- కొంతకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ సీఎం అరవింద్
- ఘనంగా స్వాగతం పలికిన ఆప్ నాయకులు

### అబద్ధాలు చెప్పటంలో దిట్ట..

## గోబెల్స్‌కు తమ్ముడు చంద్రబాబు

- పవన్‌కల్యాణ్ సినిమా ఆర్టిస్టు.. చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్
- బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు
- కొత్తగా అధికారంలోకి వచ్చిన పవన్‌కల్యాణ్‌కు పాలన గురించి ఏమీ తెలియదు
- ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదు
- రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారు



**అమరావతి**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏపీలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో వరదలకు నష్టపోయిన గ్రామాలను జగన్ శుక్రవారం సందర్శించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అబద్ధాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడు అవుతాడు. అబద్దాలను మాన్యుఫ్యాక్చర్ చెయ్యటంలో చంద్రబాబు దిట్టని వైసీపీ అధినేత వైఎస్ జగన్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పర్యటించారు. ఏలేరు వరద ఉధృతితో - మిగతా3లో

# చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**చిత్తూరు :** చిత్తూరు జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు లారీలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 మంది వరకూ చనిపోయినట్లు సమాచారం. అయితే ఈ ప్రమాదంలో 30 మంది వరకు గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ బస్సు పలమనేరు నుంచి చిత్తూరు వైపునకు వెళ్తుండగా మొగిలి ఘాట్ వద్ద అదుపుతప్పింది.

దీంతో ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీని ఢీకొట్టింది. ఆ తర్వాత రెండు వాహనాలు మరో టెంపోపైకి దూసుకెళ్లటంతో ప్రమాద తీవ్రత పెరిగింది. అయితే స్పాట్‌లో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలుస్తోంది. లారీలో ఇనుప చువ్వలు ఉండటంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది.

స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆ దారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. మృతుల కుటుంబాల రోదనలతో ఆసుపత్రి వద్ద విషాదకర వాతావరణం ఏర్పడింది. రోడ్డు ప్రమాదంపై మంత్రి




రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

**సీఎం సంతాపం..**

మొగలి ఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గురించి సీఎం చంద్రబాబు అధికారులను ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# విచారణకు సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించింది. అలాగే దర్యాప్తు అధికారులకు ఇరువురు నేతలు 48 గంటల్లో తమ పాస్‌పోర్టులు సరెండర్ చేయాలని ఆదేశించింది.

టీడీపీ ఆఫీసుపై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలు జోగిరమేశ్ అవినాశ్ ముందస్తు బెయిల్ పిటిషన్లపై శుక్రవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిది. విచారణకు సహకరించాలని జోగిరమేశ్, అవినాశ్‌కు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. తదుపరి ఉత్తర్వుల ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు వద్దని సుప్రీం స్పష్టం చేసింది. 48 గంటల్లో పాస్‌పోర్టు సరెండర్ చేయాలని ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించపోతే రక్షణ ఉండదని ధర్మాసనం



స్పష్టం చేసింది. జస్టిస్ దులియా, జస్టిస్ అమానుల్లా ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

టీడీపీ ఆఫీస్‌పై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో నిందితులుగా ఉన్న దేవినేని అవినాశ్, జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై నవంబర్ 4న సుప్రీం తేల్చనుంది. ఈ రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం వైసీపీ నేతలు సుప్రీంను ఆశ్రయించగా... దేవినేని అవినాశ్, జోగి రమేశ్‌లకు ధర్మాసనం మధ్యంతర రక్షణ కల్పించింది. తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పేర్కొంది. విచారణను నాలుగు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

ముందస్తు బెయిల్‌పై నవంబర్ 4న తేల్చనున్న సుప్రీం... అప్పటి వరకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఊరటనిచ్చింది. విచారణలో భాగంగా వైసీపీ నేతల దాడికి సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ప్రభుత్వం తరపున న్యాయవాదులు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ లూత్రా కోర్టుకు అందజేశారు. జస్టిస్ అమానుల్లా ఆన్‌లైన్‌లో విచారణకు హాజరయ్యారు. సీసీ ఫుటేజ్ తర్వాత చూస్తామని మరో జడ్జి జస్టిస్ సుంధాంశు దూలియా తెలిపారు. అవినాశ్ విచారణకు హాజరుకాకుండా విదేశాలకు పారిపోవడానికి ప్రయత్నించాడని కోర్టు దృష్టికి లాయర్ ముకుల్ రోహత్గి తీసుకొచ్చారు.

# కూటమి ప్రభుత్వ సారథ్యంలో ఏపీ అభివృద్ధి ఖాయం

-మొదటిపేజీ తరువాయి

అమరావతి రాజధాని అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. 2500 కోట్లు నేరుగా నిధులు కూడా గతంలో మంజూరు చేసిందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డీపీఆర్ ఓకే చేశారని తెలిపారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారన్నారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడా ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదని.. ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. చంద్రబాబుకు లేఖ రాశారని.. ఆమోదం రాగానే రైల్వే జోన్ పనులు జరుగుతాయన్నారు. పోలవరం విషయంలో తెలిసీ తెలియని పరిస్థితులు కొన్ని ఉత్పన్నం అయ్యాయన్నారు. నిర్మాణం అయిన డయా ఫ్రం వాల్ దెబ్బ తినడం బాధాకరమన్నారు. నీటి నిల్వకు ఆ ప్రాజెక్టు నిలిచే పరిస్థితి లేదని.. ఇప్పుడు డయా ఫ్రం వాల్ నిర్మాణానికి 990కోట్లు కేంద్రం ఇస్తుందన్నారు. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ వేల కోట్ల నిధులు కేటాయించిందన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఖాయమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే బీజేపీ విధానమన్నారు. ప్రధాని మోడీ సారథ్యంలో దేశ ప్రజల సంతోషంగా ఉన్నారన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డుకు మార్పులు చేర్పులు వంటి అంశాలను ధైర్యంగా మోడీ అమలు చేశారని పురందేశ్వరి పేర్కొన్నారు.

**వరద అనంతర చర్యలు కూడా వేగంగా జరగడం గొప్ప విషయం**

వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సన్మానించారు. వరద అనంతరం ప్రాంతాలను క్లీన్ చేయడంలో కార్మికుల కృషి చెప్పలేనిదంటూ వస్త్రాలను పురందేశ్వరి అందచేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. విజయవాడ, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. గత పది రోజులుగా విజయవాడలో ఎక్కువ భాగం ముంపులోనే ఉందన్నారు. ఇప్పటికే కొంత నీరు నివాసాల మధ్యలోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని పురందేశ్వరి అన్నారు. సీఎం చంద్రబాబు కలెక్టర్ ఆఫీస్ లోనే ఉంటూ.. పర్యవేక్షణ చేస్తూ తీసుకున్న చర్యలు ఆదర్శనీయమని పురందేశ్వరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పూర్తి బాధ్యతలు తీసుకుని పని చేసిన చంద్రబాబుకి బీజేపీ పక్షాన అభినందనలు చెబుతున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలించి వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచిందని పురందేశ్వరి తెలిపారు. వరద అనంతర చర్యలు కూడా వేగంగా జరగడం గొప్ప విషయమన్నారు. వేలాది మంది పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దించి.. ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను శుభ్రం చేశారని కొనియాడారు. ఈ విపత్తులో కీలక పాత్ర పోషించిన కొంతమంది పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ పక్షాన సన్మానించి.. ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఈ వరదల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ బాగా పని చేశారన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో పురందేశ్వరి సమావేశం అయ్యారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే బీజేపీ విధానమని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశ ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డుకు మార్పులు చేర్పులు వంటి అంశాలను ధైర్యంగా మోదీ అమలు చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. 2500 కోట్లు నేరుగా నిధులు కూడా గతంలో మంజూరు చేసిందన్నారు. అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20 వేల కోట్లు డీపీఆర్ ఓకే చేశారన్నారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారన్నారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడా ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదన్నారు. చంద్రబాబుకు లేఖ రాశారని.. ఆమోదం రాగానే రైల్వే జోన్ పనులు జరుగుతాయని పురందేశ్వరి పేర్కొన్నారు.

# అబద్ధాలు చెప్పటంలో దిట్ట.. గోబెల్స్‌కు తమ్ముడు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

అతలాకుతలమైన గ్రామాలను సందర్శించి, బాధితులతో మాట్లాడారు. మాధవపురం, యు.కొత్తపల్లి మండలం నాగుల పల్లి, రమణక్కపేటలో పర్యటించిన జగన్, వరద బాధితులను పరామర్శించి, వారికి కలిగిన నష్టాన్ని ఆరా తీశారు. బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు . అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబల్‌కు తమ్ముడు అవుతారని విమర్శించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన పవన్‌కల్యాణ్‌కు పాలన గురించి ఏమీ తెలియదని ఆయన సినిమా ఆర్టిస్ట్ అయితే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అని ఎద్దేవా చేశారు. ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదని పేర్కొన్నారు. రిజర్వాయర్ మేనేజ్‌మెంట్‌ను పట్టించుకోలేదని, ఇది ప్రకృతి సృష్టించిన విలయం కాదని , మ్యాన్‌మేడ్ ఫ్లడ్ అని అన్నారు. ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని, ప్రజల పట్ల మానవత్వం చూపడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రైతులకు రైతుబీమా, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాధితులను ఆదుకోవడంతో ప్రభుత్వం కేవలం ఫొటోలకే పరిమితమైందని ఆరోపించారు. చంద్రబాబు మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు రోడ్లపైకి వచ్చి



ఆందోళన చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

**చంద్రబాబుకు మానవత్వం ఉంటే ఆ పని చేసేవారు**

రమణక్కపేటలో వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితి చూస్తే, విజయవాడ గుర్తుకొస్తోందని, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదన్నారు. తుపాన్‌పై ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం రివ్యూ నిర్వహించలేదని, కలెక్టర్లతో మాట్లాడలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసిఉంటే, స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, ముందు జాగ్రత్తలు చేపట్టే వారని, కానీ అవేమీ చేయలేదని, అన్నీ గాలికొదిలేశారన్నారు.

**ఏలేరు రిజర్వాయర్ పై నిర్లక్ష్యం.. ముంపుకు బాబే కారణం**

ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండే దాకా పట్టించుకోకుండా ఒక్కసారే సామర్థ్యాన్ని మించి నీళ్ళు దిగువకు వదిలారని, అందుకే ముంపు వచ్చిందని ఇవన్నీ వాస్తవాలన్నారు. ఇది మానవత్వం లేని ప్రభుత్వం. ప్రజల గురించి అస్సలు పట్టింపులేదని ఆరోపించారు.ఎక్కడ, ఏం జరిగినా.. దానికి కారణం జగన్ అంటున్నాడు.దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా, ప్రతి దానికి మమ్మల్నే నిందిస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు ఇక జగన్నామ స్మరణ ఆపాలని చురకలంటించారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో అడుగడుగునా మోసం చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారని, సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థనలనూ నాశనం చేశారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదు. పంటల బీమా ప్రీమియమ్ కూడా కట్టడం లేదని ఆరోపించారు. రైతులకు సున్నా వడ్డీ పంట రుణాలు లేవని, రైతు భరోసా ఏమైందని ప్రశ్నించారు.

## నందిగం సురేశ్‌కు పోలీస్ కస్టడీ

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు మంగళగిరి కోర్టు పోలీస్ కస్టడీ విధించింది. టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేశ్ ను ఇటీవల మంగళగిరి పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, మంగళగిరి కోర్టు నందిగం సురేశ్ ను రెండ్రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. ప్రస్తుతం నందిగం సురేశ్ గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను పోలీసులు జైలులోనే విచారించనున్నారు. ఈ కేసులో నందిగం సురేశ్ తో పాటు విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజ భర్త శ్రీనివాసరెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. నందిగం సురేశ్ ప్రకాశం బ్యారేజి గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటనలోనూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## జగన్‌కు జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నాం.

**అమరావతి :** తాను సీఎంగా ఉన్న నాటి భద్రత కల్పించాలని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు (శుక్రవారం) హైకోర్ట్‌లో విచారణ జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. అయితే ప్రభుత్వం వేసిన కౌంటర్‌పై రిప్లై వేసేందుకు తనకు సమయం కావాలని జగన్ తరపు న్యాయవాది కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 25కు వాయిదా వేసింది. కాగా... ముఖ్యమంత్రి హోదాలో తనకు గతంలో ఉన్న భద్రతను పునరుద్ధరించాలని.. ఈ మేరకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. తనకు పర్సనల్ సెక్యూరిటీ అధికారులు(పీఎస్‌వోలు), కౌంటర్ అసాల్ట్ టీములు, జామర్‌ను ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి హోదాలో కేంద్ర ప్రభుత్వం తనకు కల్పించిన జడ్ ప్లస్ సెక్యూరిటీని ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తగ్గించడాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర హోం శాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, నిఘా విభాగం ఐజీ, గుంటూరు ఎస్పీ, రాష్ట్ర స్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీని తన పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చారు. గత విచారణలో జగన్ పిటిషన్‌పై కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ), ఎస్పీ, స్టేట్ లెవల్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ సభ్యుడు ఐపీఎస్ అధికారి షెల్కే నచికేత్ విశ్వనాథ్ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. “మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నాం. ఈ కేటగిరీ కింద మొత్తం 58 మంది భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. తాజా భద్రత ముప్పు విశ్లేషణ నివేదిక ఆధారంగా ఆయనకు జడ్ ప్లస్ కొనసాగించాలని సెక్యూరిటీ రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. పిటిషనర్ 2014-19 మధ్య ప్రతిపక్షనేతగా ఉండగా జడ్ కేటగిరీ భద్రత ఉండేది. 2019లో ముఖ్యమంత్రి అయ్యాక జడ్ ప్లస్ ఇచ్చారు.

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం

కేదార్ నాథ్ లో చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా వారు అక్కడ చిక్కుకుపోయారు. తమ సమస్యను యాత్రికులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియజేశారు. భోజనం కూడా దొరక్క ఇబ్బంది పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సురక్షితంగా తిరిగి వచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. “కేదార్ నాథ్?లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నాం. ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరాం. కేదార్ నాథ్ లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండండి” అని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. మరోవైపు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులకు ఫోన్‌చేసి మాట్లాడారు. అక్కడి నుంచి సురక్షితంగా తరలించేందుకు అధికారులతో మాట్లాడామని, యాత్రికులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సవాళ్లు... సమస్యలు




-మొదటిపేజీ తరువాయి

అనకాపల్లి ఫార్మా కంపెనీలో తలెత్తిన విపత్తు పదిమందికి పైగా ప్రాణాలు తీసింది. మరోవైపు.. వైసీపీ వర్సెస్‌టీడీపీ కుమ్ములాటతో పదుల సంఖ్యలో నాయకులు చనిపోయారు. ఈ సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలోనే విజయవాడకు వరద వచ్చింది. ఇది పది రోజులుగా వెంటాడుతూనే ఉంది.ఇంతలోనే విశాఖ, విజయనగరం, కాకినాడ సహా.. పలు ప్రాంతాల్లో వరద బీభత్సం.. తుఫాను వంటివి ఇబ్బందిగా మారాయి. దీంతో తొలి 90 రోజులుకూడా కూటమి సర్కారు విపత్తులతోనే యుద్ధం చేయాల్సి వచ్చింది. ఇప్పటి వరకు చూస్తే.. రెండు కీలక పథకాలను కూడా ప్రభుత్వం ప్రారంభించింది.పెంచిన పింఛన్లను ఇవ్వడం.. అన్న క్యాంటీన్లను ప్రారంభించడం. ఇక, మిగిలిన వాటికి.. రూపకల్పన చేసే దిశలో ఈ చిక్కులు రావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. తొలి 90 రోజులు కూటమి సర్కారు విపత్తుతోనే యుద్ధం చేయాల్సి వచ్చిందనేది వాస్తవం.

**4 ఏళ్ల తర్వాత పంచాయితీలకు డబ్బులు**

ఏపీలోని గ్రామ పంచాయతీల్లో పండగ వాతావరణం నెలకొంది. గతానికి భిన్నంగా ఇంకో మాటలో చెప్పాలంటే.. గడిచిన ఐదేళ్ల కాలంలో తొలిసారి పంచాయతీలు.. లక్ష రూపాయలు కళ్ల చూస్తున్నాయి. వాస్తవానికి బ్లీచింగ్ కొనుగోలు చేసేందుకే నిధులు లేక అల్లాడుతున్న పరిస్థితిలో పంచాయతీలు కునారిల్లు తున్నా యి. ఇలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు కొంత మేరకు కోలుకునే పరిస్థితి వచ్చింది. జగన్ పాలన కాలంలో కేంద్రం నుంచి వచ్చిన 600 కోట్ల రూపాయలను దారి మళ్లించారనే అపవాదు ఉంది.దీంతో అప్పటి వరకు అంతో ఇంతో స్వావలంబన సాధించిన పంచాయతీలు.. ఇబ్బందుల్లో కూరుకుపోవడం ప్రారంభమైంది. ఫలితంగా పంచాయతీ సభ్యులు టీ తాగేందుకు కూడా సొంత జేబులో నుంచి రూపాయి తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక, పనుల సంగతి దేవుడెరుగు. మరోవైపు.. సర్పంచులు.. బిక్షాటన చేసుకున్న పరిస్తితి నుంచి.. చిరు వ్యాపారాలు చేసుకుని.. ఓలా డ్రైవర్లుగా పనిచేయాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నారు. కొందరు జొమాటోలో కూడా పనిచేశారు.గ్రామ పంచాయతీలు ఒక ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొన్నాయి. ఖచ్చితంగా ఇంత కీలక సమయంలో పంచాయతీలు పుంజుకునేలా డిప్యూటీ సీఎం పవన్ వ్యవహరించిన తీరు నభూతో అనే చెప్పాలి. తన సొంత సొమ్ముల నుంచి రూ.4 కోట్లను పంచాయతీలకు రూ.లక్ష చొప్పున ఆయన విరాళంగా అందించారు. ఇది ఒకరకంగా.. వెంటిలేటర్‌పై ఉన్న పంచాయతీలకు ఆక్సిజన్ అందించినట్టు అయింది. చనిపోతున్న వ్యక్తికి ప్రాణం పోసినట్టుగా మారింది.లక్ష రూపాయలు చిన్న మొత్తమే అయినా.. ఇవి ఇప్పుడున్న ఒక కీలక సందర్భంతో పోల్చుకుంటే.. పంచాయతీలకు ప్రాణంతో సమానం. అందుకే.. పంచాయతీల్లో పండగ నెలకొంది. పవన్ కల్యాణ్‌కు పంచాయతీల్లో జేజేలు కొడుతున్నారు. చిన్నపాటి పనులు చేసేందుకు.. సర్పంచులు, సభ్యులు కూడా ఇప్పుడు ఊపిరి పీల్చుకునే అవకాశం ఏర్పడింది. మొత్తంగా చూస్తే.. పవన్-పంచాయతీ- విత్‌ఔట్ పాలిటిక్స్ అనే మాట జోరుగా వినిపిస్తుండడం గమనార్హం.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పోలీసులకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు






(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 13)
పామూరు మండలం లో గణేష్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించిన సిఐ భీమా నాయక్, ఎస్ఐ ఎం వెంకట రాజేష్, పోలీస్ సిబ్బందిని శుక్రవారం కనిగిరి ఎఎంసి ఛైర్మన్ యరావ శ్రీనివాసులు, యంపిటిసి బొల్ల నరసింహారావు, టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు పోలీసులు మందుస్తు చర్యలు తీసుకున్నారని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్కంఠ రేపుతున్న బాలినేని వ్యవహారం



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 13)
మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి వ్యవహారం రాజకీయంగా ఉత్కంఠ రేపుతోంది. వైసీపీని బాలినేని వీడుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. రెండు రోజుల క్రితం బాలినేని మాజీ సీఎం జగన్‌తో సమావేశమయ్యారు. జిల్లా అధ్యక్ష బాధ్యతలను ఆఫర్ చేయగా తిరస్కరించారు. తన మద్దతు దారులతో సమావేశమైన బాలినేని కీలక నిర్ణయం దిశగా సిద్దమవుతున్నారు. ఇదే సమయంలో అనూహ్య అంశాలు చోటు చేసుకుంటున్నాయి.

**బాలినేని మంత్రాంగం**

వైసీపీ ముఖ్యనేత బాలినేని హైదరాబాద్ కేంద్రంగా రాజకీయ మంత్రాంగం సాగిస్తున్నారు. పార్టీకి చెందిన ఒంగోలు కార్పోరేటర్లు, మద్దతుదారులతో సమావేశం ఏర్పాటు చేసారు. పార్టీలో తన పరిస్థితిని వివరించారు. తనకు వస్తున్న పొలిటికల్ ఆఫర్స్ గురించి వారితో చర్చిస్తున్నారు. పార్టీలో కొనసాగాలంటే కష్టమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయినట్లు విశ్వసనీయ సమాచారం. సొంత పార్టీ నేతలే నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని బాలినేని వాపోయారు. బాలినేని ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా మద్దతుగా నిలుస్తామని మద్దతుదారులు చెప్పినట్లు తెలుస్తోంది.

**సీనియర్ల బుజ్జగింపులు :** బాలినేని తాజాగా జగన్ గురించి వ్యాఖ్యలు చేసినట్లుగా కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటిని బాలినేని ఖండించారు. పార్టీలో వైవీ సుబ్బారెడ్డితో బాలినేని సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. జగన్ వద్ద ఈ అంశాలను ప్రస్తావించగా అన్ని పరిష్కరించుకుందామని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే బాలినేనికి జనసేన ముఖ్యుల నుంచి ఆఫర్ వచ్చిందని చెబుతున్నారు. అయితే బాలినేని తన నిర్ణయం ఏంటనేది అధికారికంగా వెల్లడించలేదు. ఇటు తన మద్దతుదారులతో సమావేశమై చర్చిస్తున్న సమయంలోనే వైసీపీ నుంచి కొందరు ముఖ్యులు బాలినేనిని బుజ్జగించేందుకు రంగంలోకి దిగారు.

**బాలినేని నిర్ణయంతో :** జగన్‌తో ఉన్న బంధుత్వం కారణంగా ఇప్పటి వరకు వేచి చూసానని బాలినేని చెబుతున్నారు. ఈ సమయంలోనే బాలినేని వద్దకు వైసీపీ నేతలు రాజీ ఫార్ములాతో వచ్చారు. మాజీ మంత్రి విడదల రజనీ, బాలినేనితో సన్నిహితంగా ఉండే ఇద్దరు ఎమ్మెల్సీలు రాయబారం చేశారు. పార్టీలో కొనసాగాలని, బాలినేని ప్రస్తావిస్తున్న సొంత పార్టీ నేతల జోక్యం ఇక ఉండదని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే దీంతో బాలినేని మెత్తబడలేదని సమాచారం. అయినా బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. దీంతో ఇప్పుడు బాలినేని పార్టీని వీడే విషయంలో తుది నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఘనంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)
రాష్ట్ర మాజీమంత్రి, వైసీపీ నాయకులు శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ గిరిబాబు ఆద్వర్యంలో లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలలో శిద్దా రాఘవరావు అభిమానులు, శ్రేయోభిలాషులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహిళా విభాగ్, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ నాయకులు, గ్రానైట్ పరిశ్ర మకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏ గిరి బాబు ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు. అనంతరం భారీ గజమాలతో సత్కరించారు. ఆలయ సిబ్బంది గజమాలతో సత్కరించారు.

**సేవా కార్యక్రమాల నిర్వహించిన అభిమానులు :** శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదినం సందర్భంగా శిద్దా అభిమానులు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో భారీగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో ప్రభుత్వ బాలికల హాస్టల్‌కు చెందిన 200 మంది విద్యార్థినులకు కాస్మటిక్స్ కిట్స్, పాతిమీద పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ ఏడాది అయ్యే వ్యయానికి సరిపడ నగదును పాఠశాల సిబ్బందికి శిద్దా రాఘవరావు దంపతులు అందచేశారు. లక్ష్మీ పద్మావతి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల శిద్దా రాఘవరావు దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ మానవ (తరువాయి 4లో...)

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు

## పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

### నిత్యావసరాలు అందజేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన విజయవాడ వాసులు



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 13)
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని సింగ్ నగర్‌లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి మార్కాపురం నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్‌రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయన్నారు. ఇంత విపత్తు సంభవించినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్ధవంతంగా ఎదుర్కున్నామన్నారు. (తరువాయి 4లో...)

# ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ టిడిపి వశం

25 మంది కార్పొరేటర్లు, మేయర్‌తో కలిపి బలం పుంజుకున్న టిడిపి

ఒంగోలు నగర అభివృద్ధికి అండగా ఉంటామని

హామీ ఇచ్చిన మాగుంట, దామచర్ల, బి ఎన్ విజయ్‌కుమార్

కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరైన వైసిపి కార్పొరేటర్లు

తూతూ మంత్రంగా ఎజెండా సమీక్ష

4





# ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ టిడిపి వశం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)

ఒంగోలు నగర మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ కైవసం అయింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పూర్తిస్థాయి మెజారిటీతో టిడిపి తమ సత్తా చాటింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరైన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌లను వేద పండితులు పూర్ణకుంభంతో మేయర్, కార్పొరేటర్లు గౌరవంగా తీసుకువెళ్లారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరం వేగంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఒంగోలు నగర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు నగర మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి తాను తొలిసారిగా హాజరవుతున్నట్టు తెలిపారు. 2014 సమయంలో ఒంగోలు నగరం కేవలం ఒంగోలు మున్సిపాలిటీగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఒంగోలు నగర అభివృద్ధి వేగవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అమృత్ పథకం కింద ఒంగోలు నగర వాసులకు ప్రతిరోజు మంచినీరు ఇచ్చే పథకం కేవలం 5 కిలోమీటర్ల పరిధిలో పైపు లైన్ వేయలేక పోవడం వల్ల నిలిచిపోయిందన్నారు. దానిని పూర్తి చేయుటంలో గత పాలకులు విఫలమయ్యారన్నారు. త్వరలో పైపు లైన్ పనులు పూర్తిచేసి ఒంగోలు నగరవాసులకు ప్రతిరోజు మంచి నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఒంగోలులో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అని చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు దగ్గర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగర పరిధిలోని పేర్న మిట్ట ప్రాంతంలో అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడింది అన్నారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. వెంటనే నాలుగు డివిజన్లో పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మేయర్ మాగుంట, దామచర్ల, బిఎన్ లను ఘనంగా సత్కరించారు.

**తూతూ మంత్రంగా ఎజెండా**

ఒంగోలు నగర మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం తూతూ మంత్రంగా సాగింది. సమస్యలపై పెద్దగా చర్చ జరగలేదు. కేవలం సభ్యులు ప్రజాప్రతినిధులకు తమను తాము పరిచయం కి చేసుకోవడానికే ఎక్కువ సమయాన్ని కేటాయించారు. అయితే ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్ పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, ఒంగోలులో తిష్ట వేసిన పారిశుధ్యంపై లేవనెత్తిన సమస్యలు హైలెట్‌గా నిలిచాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఎక్కువమంది పారిశుద్ధ్య మేస్త్రీలు కేవలం మచ్చర వేసుకుంటూ పని చేయకుండా జీతాలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొందరు పారిశుధ్య కార్మికులు వైసిపి నాయకుల ఇళ్లల్లో పనులు చేస్తూ మునిసిపాలిటీ నుండి జీతాలు తీసుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక గతంలో రాత్రి వేళల్లో పారిశుధ్య కార్మికులు శుభ్రం చేసేవారన్నారు.కానీ నేడా పరిస్థితి లేదన్నారు. దీనికి మిగిలిన సభ్యులు కూడా నిజమని తెలిపారు. ఒంగోల్ మున్సిపాలిటీలోని పారిశుధ్య రంగంలో ప్రక్షాళన జరగాలని కోరారు. మిగిలిన ఎజెండా తూతూ మంత్రంగా సభ్యులు తమ ఆమోదాన్ని తెలిపారు. అయితే ఈ సమావేశానికి ఒక్క ఎమ్మెల్సీ, కార్పొరేటర్ కూడా హాజరు కాకపోవడం విశేషం.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు











సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో ఉంటూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారన్నారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విగ్నేష్‌రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు. నిత్యావసరాలు అందుకున్న విజయవాడ వాసులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబం నిండు నూరేళ్లు సంతోషాలతో కలిసి ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ అద్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు




సేవే మాధవ సేవ అని, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తమకు సంతృప్తి కలిగించింది అని శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు తెలిపారు. శిద్దా లక్ష్మీ పద్మావతి పుట్టినరోజు పునస్కరించుకుని ఆలయ అర్చకులు, శ్రీశైలం దేవస్థానం వేద పండితులు, శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు సుబ్రమణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరికృష్ణ శర్మ, కృష్ణ శర్మ శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వదాలు అందచేసారు. ఈ వేడుకలలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు, కాట్రగడ్డ రమణయ్య, దర్శి, చీమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య జిల్లా నాయకులు, చీమకుర్తి, దర్శి, ఒంగోలుకు చెందిన ఆర్యవైశ్య మహిళా విభాగం, ఆర్యవైశ్య యువజన నాయకులు, వాసవి సేవాదళ్ నాయకులు, చీమకుర్తికి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిద్దా లక్ష్మీ పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.







## వరద బాధితులకు అల్లినగరం హై స్కూల్ సాయం



(షణ్ముఖ వెలుగు, కొమరోలు, సెప్టెంబర్ 13)

విజయవాడ వరద బాధితుల కు 45 వేల రూపాయలు పంపిన అల్లినగరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, సిబ్బంది, విదార్థులు ఇటీవల విజయవాడ వరదల్లో చిక్కుకొని అల్లాడిపోతున్న అభాగ్యులు అయిన వరద బాధితుల కోసం మేము సైతం అంటూ మండలంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంచి మనసు తో సహృదయంతో గ్రామ ప్రజల విరాళాల ద్వారా సేకరించిన డబ్బు 18,120 రూపాయలతో పాటు, పాఠశాల సిబ్బంది జీతాల నుండి మినహాయించిన డబ్బు 27,048 రూపాయలు మొత్తం 45,168 రూపాయలు ప్రకాశం జిల్లా విద్యాశాఖ వారికి శుక్రవారం ఫోన్ పే ద్వారా పంపినట్లు ప్రధాన ఉపాధ్యాయులు గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చేసిన, కృషికి సహాయానికి అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎన్.వి.నారాయణ, కోటేశ్వర రావు,సుజాత,ప్రకాష్ రావు, శివరాం,చంద్ర మోహన్, గురువయ్య, బాలాజీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉలవపాడు జూనియర్ కళాశాల విద్యార్థుల విరాళాల సేకరణ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 13)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన ప్రజలకు సహాయం అందించటం కోసం విరాళాల సేకరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్ మాట్లాడుతూ సేకరించిన విరాళాలను త్వరలో ప్రభుత్వానికి స్వయంగా అందచేయనున్నట్టు తెలిపారు. 5 బృందాలుగా విడిపోయి అధ్యాపకుల సమక్షంలో ఉలవపాడు మొత్తం తిరిగి విద్యార్థులు విరాళాల సేకరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల నుంచి మా భూమి మాకు ఇప్పించండి

### అధికారులకు లింగారెడ్డి సుకుమార్‌రెడ్డి వేడుకోలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 13)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీధనమల్లి పంచాయతీ పరిధిలోని 11 ఎకరాల పొలాన్ని 5 సెంట్ల ఇంటి స్థలాన్ని తిరిగి నాకు ఇప్పించండి అని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ఎన్నోసార్లు తిరిగానని ఫలితం లేకుండా పోయిందని, అన్యక్రాంతుల చెర నుండి మా భూమి మాకు ఇప్పించాలని లింగారెడ్డి సుకుమార రెడ్డి మీడియా ముఖంగా తెలియజేశారు. గురువారం శ్రీధనమల్లి పంచాయతీలో గల లింగారెడ్డి సుకుమార్ రెడ్డి పొలంలో మీడియాతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 42-2, 236-18, 235-1, 266-20, కు సంబంధించి రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్, పట్టాదారు పాస్ పుస్తకం, లీగల్ హెయిర్ రిలేషన్ షిప్ సర్టిఫికెట్, వాటర్ టాక్స్ మొదలగునవి 11 ఎకరాలు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ నా దగ్గర ఉన్నాయని మరియు సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో స్వతంత్ర పురంలో ఉన్న 33 అంకణాల(5.5) సెంట్లు సంబంధించిన సర్వేనెంబర్ 84/4 ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ కూడా నా దగ్గరే ఉన్నాయని సుకుమార్ రెడ్డి మీడియా ముఖంగా తెలిపారు. మా అత్తగారైన స్వర్గీయ వాకాటి సరోజినమ్మ ఎవరిని దత్తత తీసుకోలేదని, కానీ దత్తత తీసుకున్నట్టు ఆ పొలానికి, ఆ ఇంటికి నేనే వారసులమని చెప్పుకుంటున్నారని, సుకుమార్ రెడ్డి తెలిపారు. ఆ పొలానికి, ఇంటికి సంబంధించి ప్రతి డాక్యుమెంట్ నా పేరు మీదే ఉందని దయచేసి అధికారులు స్పందించి నా పొలాన్ని, నా ఇంటి స్థలాన్ని నాకు ఇప్పించాలని మీడియా ముఖంగా తెలియజేశారు.

# ఉలవపాడు 2 సచివాలయం పరిధిలో మెడికల్ క్యాంపు, విష జ్వరాలపై అవగాహన కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 13)

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఆ గ్రామంలో లార్వా సర్వే , ఫీవర్ సర్వే నిర్వహించాలని వివరించారు. అందులో భాగంగా ఈరోజు ఉలవపాడు 2 సచివాలయం పరిధిలోని హై స్కూల్ సంఘంలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి వాడని వస్తువులలో నిల్వ ఉన్న నీటిని నీటిలో ఉన్న లార్వా కనుగొని పడవేయడం జరిగింది అలాగే ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. కరేడు వైద్యాధికారి డాక్టర్ కే శ్రీనివాస్‌చే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రస్తుతానికి మన్నేటికోటలో, ఉలవపాడులో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సీతారాములు, ఏఎన్ఎం పద్మ ,సరిత గోవిందమ్మ, సులోచన సిహెచ్ఓస్ ఓ. స్వాతి, ఎస్. దివ్యత, వై.నగేష్ ,ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి

## ప్రజాస్వామ్యానికి తీరని లోటు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 13)

ప్రజాస్వామ్యానికి, కార్మిక ఉద్యమాలకు కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి తీరని లోటని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్ అన్నారు. శుక్రవారం ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)పొదిలి కమిటి ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దోపిడి, సామాజిక వివక్ష లేని భారతదేశం కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. విద్యార్థి దశలోనే ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకించి ప్రజాస్వామ్య హక్కుల కోసం నిలబడ్డ పోరాటయోధుడని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో కులాలు, మతాలు చిచ్చు పెట్టి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్న శక్తులకు వ్యతిరేకంగా లౌకికవాదులను ఏకం చేశారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షణ కోసం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ రద్దు కోసం, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి జీవనభద్రత కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మానవతావాది అని కొనియాడారు. సీతారాం ఏచూరి సంతాపం కార్యక్రమంలో పొదిలి నగర పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ మారుతీరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ (సిఐటియు)పొదిలి నగర కమిటి నాయకులు బి కోటేశ్వరావు, కె వి నరసింహం, రాజయ్య, కుమార్, సుబ్బులు, నాగేంద్రం, హాజరత్తమ్మ, కోటేశ్వరిలు పాల్గొన్నారు.

# నేడు ఒంగోలులో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయండి



## పురిటిలోనే బీసీలను వర్గీకరించారు

## అయినా వెనకబడే ఉన్న 100కు పైగా కులాలు

## ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుదే, సుప్రీంకోర్టుది కాదు

## దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)

సెప్టెంబర్ 14 శనివారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న సభకు ఎస్సీ ఐక్యతావాదులు హాజరుకావాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ జరగకుండా ఎస్సీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పుతో నిర్ణయించలేరని నాగేంద్ర ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు చేయాలంటే రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని నాగేంద్ర అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చాక ఈ దేశంలో అంటరానితనానికి గురైన కులాలను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చి ది కాన్స్టిట్యూషన్ (షెడ్యూల్డ్ క్యాస్ట్స్) ఆర్డర్ 1950ని తేదీ 10-08-1950 న జారీ చేశారన్నారు. ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి తేదీ 10-08-1950న జారీ అయిన షెడ్యూల్డ్ కులాల జాబితాలో మార్పులు చేసేందుకు 1956లో 2 సార్లు, 1976లో, 2002లో ఒక్కోసారి సవరణలు చేశారన్నారు. మరలా ఇలాంటి మార్పు చేయాలంటే, మార్చాల్సిన అంశాల ప్రతిపాదనలపై పార్లమెంటులో చర్చ జరిగి, సదరు అంశంపై తీర్మానం ఆమోదించబడితేనే సవరణ చట్టం అమలవుతుంది తప్ప సుప్రీంకోర్టు తీర్పుతో రిజర్వేషన్లలో మార్పు చేయలేరన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు పంజాబ్ రాష్ట్రానికి సంబంధించి ఎస్సీ వర్గీకరణ కేసులో ఇచ్చిన తీర్పులో ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఎస్సీలతో పాటు ఎస్టీల వర్గీకరణ కూడా జరగాలని, రిజర్వేషన్ల అమలులో క్రీమీలేయర్ ఉండాలని పిటిషనర్ 'ప్లీ'లో లేని అంశాలను కూడా కలిపి తీర్పు ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీలకు రిజర్వేషన్లు అమలయిన 1973 నుంచే బీసీలను ఏబిసిడిలుగా వర్గీకరించారన్నారు. నేడు సుమారు 140 కులాలు బీసీ జాబితాలో ఉంటే, వీటిలో సుమారు 130 కులాలు అసెంబ్లీ పార్లమెంటు గేటు కూడా తాకలేదన్నారు. పాముల, బుడబుక్కల, నక్కల వంటి బీసీ కులాలు ఇంకా వెనకబడే ఉన్నాయన్నారు. రిజర్వేషన్ కులాల్లో అభివృద్ధికి వర్గీకరణే మంత్రం అన్నట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. భారతదేశంలో మతం మారొచ్చు గాని, కులం మారదని, కులం ఉన్నంతవరకు అంటరానితనం, వివక్ష కొనసాగుతూనే ఉంటాయని, అంటరానితనం వివక్ష ఉన్నంతవరకూ రిజర్వేషన్ అమలులో ఆంక్షలు, పరిమితులు (క్రిమిలేయర్) ప్రవేశపెట్టాలని చూడటం దళిత వ్యతిరేక మనువాదం అన్నారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్నట్టుగా దళితుల మధ్య అనైక్యత కోసమే కేంద్రం వర్గీకరణ నాటకం ఆడుతుందని నాగేంద్ర మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చెబితే, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల వారీగా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరిస్తామని చెప్పారని, రేపు ఎమ్మెల్యేలు మండలాల వారీగా వర్గీకరించాలని కోరే ప్రమాదం ఉందన్నారు.

దళిత వ్యతిరేకుల భారీ నుంచి ఎస్సీ రిజర్వేషన్లను కాపాడేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 341 తీసుకువచ్చారని, ఆర్టికల్ 341 సవరణ చేయకుండా, సుప్రీం కోర్టు తీర్పుతో రిజర్వేషన్లను వర్గీకరించలేరని, వర్గీకరించాలని చేసే ప్రయత్నం, దళితులను కులాల వారీగా, కులాల్లో ధనికా పేద వర్గాల వారీగా విడగొట్టేందుకే అని నాగేంద్ర అభిప్రాయపడ్డారు. మనువాదుల కుట్రని, బిజెపి కుతంత్రాన్ని దళితులు అర్థం చేసుకోవాలని, శనివారం ఒంగోలులో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభను విజయవంతం చేయాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 13)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు శుక్రవారం కనిగిరి మండలం బడుగులేరు గ్రామం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం జిల్లా రీసోర్స్ పర్సన్ గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించారు. రాష్ట్రంలో ఇంటెన్సి ఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని "మీకు తెలుసా?" అన్న నినాదంతో నాకో, ఏపిశాక్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ చేపడుతోంది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి ఎలా వస్తుంది ఎలా రాదు,ఒక వేళ హెచ్.ఐ.వి పాజిటివ్ అయితే ఏ ఆర్ టి మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు.ప్రజలు హెచ్ ఐవి గురించిన అవగాహన కలిగి ఉండాలని అలాగే మీరు మీ గ్రామములో హెచ్.ఐ.వి గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చర్చించాలని తెలియజేశారు.యువత చెడు సావాసం చెడు మధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండి హెచ్.ఐ.వి బారిన పడకుండా జీవితాన్ని కాపాడుకోవాలని,బార్బర్ షాపులో ట్రిమింగ్ ద్వారా ట్యాటుల ద్వారా,పచ్చ బొట్లు ద్వారా మరియు మాదక ద్రవ్యాల(గంజాయి,డ్రగ్స్) ద్వారా హెచ్.ఐ.వి వస్తుంది అని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అలాగే ఏం ఫాక్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి జాగ్రతగా ఉండాలని తెలిపారు. అనంతరం జోనల్ సూపర్ వైజర్ భాస్కర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి సోకిన వారిపై ప్రేమతో కలసి మెలసి జీవించాలని వారిని వివక్షతకు గురి చేయకూడదని అలాగే హెచ్ఐవి, ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి, 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలియజేశారు.అనంతరం ప్రతి ఒక్కరికీ కర పత్రాలు పంపిణీ చేసి గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం స్థానిక లింక్ వర్కర్ సురేష్ ,హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీఏ, ఆశా వర్కర్స్,టార్గెట్ పాపులేషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో దళిత గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

## దామచర్ల జనార్దన్‌రావుకు దళిత గిరిజన బడ్జెట్ వాచ్ సభ్యుల వినతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)



దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ కంపోనెంట్ కింద వివిధ పథకాలకు నిధుల కేటాయింపుకు కృషి చేయాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావును వివిధ ప్రజాసంఘాల నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపుదల చేసి సౌకర్యాలు మెరుగుపరచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించే విధంగా నూతన గురుకుల పాఠశాలలు నిర్మించాలని, పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలుకి వెంటనే చర్యలు చేపట్టాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల ప్రజలు సైతం అర్హులుగా మార్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సఫాయి కర్మచారి గిరిజనులు డీ-నోటిఫైడ్ ట్రైబ్స్,డిఎన్టి లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేద దళిత గిరిజనులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కల్పించాలని, దళిత గిరిజన వార్డులకు స్మశాన స్థలాలు కేటాయింపులకు నిధులు విడుదల చేయాలని విషయాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుత్తి కోటేశ్వరరావు, ఎస్. హేమలత, గోపన బోయిన నరేంద్ర, పైనం మధుబాబు, పి.జానుబాబు, మల్లెల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# 23న నెల్లూరులో శ్రీ వారాహి మహారథ యాత్ర

## వరాహ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ మహా రుద్ర స్వామి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 13)

నెల్లూరు పట్టణంలో శ్రీ వారాహి మహారాధ యాత్ర ఈ నెల 23వ తేదీన జరుగుతుందని వరాహ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ మహా రుద్ర స్వామి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జర్నలిస్టు భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వారాహి అమ్మవారు వశిష్టతను పెంచేందుకు, ఆమె ఉగ్ర దేవత కాదు, భక్తులకు వరాలిచ్చే దేవత అని తెలియపరిచేందుకే ఈ వారాహి మహా రథయాత్ర ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాత్ర రాష్ట్రంలో తిరుపతి నుండి బయలుదేరి అనకాపల్లి వరకు జరుగుతుందన్నారు. అంగరంగ వైభవంగా జరిగే ఈ యాత్ర ఈనెల 22న తిరుపతి, 24న ఒంగోలు, 25న విజయవాడ, 26న రాజమండ్రి, 27న కాకినాడ, 28న అనకాపల్లితో ముగుస్తుందన్నారు. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం అమ్మవారిపై ఉన్న అపోహలు తొలగించడమే కాక, పర్యావరణ పరిరక్షణ కాపాడటం కోసం యాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యాత్ర జరిగే పట్టణంలో పర్యావరణం కాపాడేందుకు మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈ యాత్రలో ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొని యాత్ర జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంకుశనాయుడు, మణికంఠ, సుధారాణి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, సెప్టెంబర్ 13)

పీఎం జవహర్ నవోదయ విద్యాలయం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కృష్ణాపురంలో ఎన్జీవో సంస్థ చైతన్య వెల్ఫేర్ సొసైటీ వారు సాంఘిక దురాచారమైన బాల్య వివాహాలపై బాల కార్మిక వ్యవస్థ పట్ల నేటి సంఘంలో జరుగుతున్న ర్యాగింగ్ పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి సభ్య సమాజంలో జరుగుతున్న బాల్యవాలను ఎలా నిరోధించాలి, ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే వివాహం చేసుకున్న వారికి చేసిన వారికి చేయించిన వారికి జెజె యాక్ట్ 79 పోశా యాక్ట్ 2006 చట్టాల ప్రకారం ఎలాంటి శిక్షలు పడతాయో విద్యార్థులకు అవగాహన కలిగించారు. అలాగే బాల కార్మిక వ్యవస్థను ఎలా పోగొట్టాలి కళాశాలలో ర్యాగింగ్ చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో తెలిపారు. 450 మంది విద్యార్థులచే బాల్య వివాహాల నిరోధ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు, విద్యాలయ సిబ్బంది చైతన్య వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుడు షేక్ మనోజ్ పాల్గొన్నారు.

# దళితుల మధ్య చిచ్చు పెట్టేడానికే

# ఎస్సీ, ఎస్టీ, క్రిమిలియర్ చట్టం

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కలవకూరి అబ్రహం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 13)

మార్కాపురంలో కోర్టు సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమ నాయకులు నూతలపాటి రాజు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కలవకూరి అబ్రహం మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ , క్రిమిలియర్ చట్టాన్ని తీసుకురావడం దళితుల మధ్య చిచ్చు పెట్టేడానికే అని, ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవోను వ్యతిరేకిస్తూ 1997 ఆగస్టు 11వ తేదీన లక్షలాది మంది మాలలు లక్షలాది మంది మాలలు సచివాలయం ముట్టడి చేయగా ఆ యొక్క ముట్టడిలో పోలీసులు జరిపిన లాఠీచార్జిలో గోపతోటి నారాయణ పొనంగి శేషయ్య అమరులైనారు , వేలాది మంది మాలలు క్షతగాత్రులు అయ్యారు. అయితే మాలలు చేసిన సచివాలయం ముట్టడి ప్రపంచంలోనే అత్యంత చారిత్రాత్మకమైన ఘట్టము అయితే మాలలు న్యాయపోరాటాల ద్వారా 2004 నవంబరు ఐదవ తేదీన అక్రమ వర్గీకరణ జీవోను కొట్టివేయించారు. అయితే మాలల ఉద్యమాలకు బాటలు వేసి మాలలు జాతి కోసము మాల మహానాడును స్థాపించి అహర్నిశలు అహర్నిశలు శ్రమించి మాలల యొక్క సత్తా చాటిన స్వర్గీయ పియు రావు గారు అమరులు అమరులు అయ్యారు. స్వర్గీయ పీయూ రావు యొక్క స్ఫూర్తితో మాల అందరు నడుము బిగించి వర్గీకరణను వ్యతిరేకించేందుకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది అయితే సుప్రీం కోర్ట్ జస్టిస్ అరుణ్ మిశ్రా గారి సారథ్యంలో రూపొందిన ఐదుగురు జస్టిస్ లతో కూడిన ధర్మాసనము ఆర్టికల్ 16 క్లాజ్ 4 ప్రకారము వర్గీకరణ చేసుకొని అధికారం రాష్ట్రాలకు ఉన్నదని అయితే ఆంధ్రప్రదేశ్లో ఐ వి చెన్నయ్య గారి స్పెషల్ లీవ్ పిటిషన్ పై సుప్రీం కోర్ట్ జస్టిస్ సంతోష్ హెగ్డే గారి సారిద్యంలో రూపొందిన ఐదుగురు జస్టిస్ ల ధర్మాసనము ఆర్టికల్341 ప్రకారం వర్గీకరణ చేసే అధికారము రాష్ట్రాలకు లేదని కొట్టివేస్తూ పార్లమెంటు రాష్ట్రపతి పరిధిలో విచారణ జరిపించాలి అని తీర్పు ఉన్నందున ఆ యొక్క కేసును రిఫర్ చేయడం జరిగింది. అయితే ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనము ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలియర్ తీర్పు 6:1 తో బిజెపి ప్రభుత్వము ఇప్పించియున్నారు ఈ ధర్మాసమునున్న బేల త్రివేది గారు మాట్లాడుతూ 314 ఆర్టికల్ ప్రకారము పార్లమెంటు రాష్ట్రపతి కూడా వర్గీకరించే అధికారం లేదని కేవలం షెడ్యూల్లో ఒక కులాన్ని చేర్చాలన్న తీసివేయాలన్నా అధికారాలు మాత్రమే ఉన్నాయని ఐ వి చెన్నయ్య గారి తీర్పు రాజ్యాంగబద్ధంగా ఉన్నదని చెప్పడం జరిగింది కావున యొక్క వర్గీకరణ విషయము పార్లమెంటులో ఆమోదం ముద్రకు నోచుకోను దశలో ఉన్నందున మాలలు అందరూ ఏకతాటికపై వచ్చి ఈనెల 22వ తేదీన హలో మాల చలో ఒంగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. సెప్టెంబర్ 11వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఎస్సీ, ఎస్టీ క్రిమిలేయరకు వ్యతిరేకంగా నిర్వహించిన భారీ సదస్సుకు ఉత్తరాది రాష్ట్రాల నుంచి 90 శాతం మంది చమ్మర్లు హాజరు కాబడి వారు పూర్తిగా వ్యతిరేకించి ఉన్నారు.

ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణకు ఏ ఒక్క రాజకీయ పార్టీ అయినా మద్దతు తెలిపిన యెడల రాబోయే ఎలక్షన్లలో మాలలు యొక్క సత్తా చాటి ఆ యొక్క రాజకీయ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇశ్రాయేలు చెల్లి రమణ, నూతలపాటి చెన్నకేశవులు, లింగాల రాము ,లింగాల శ్రీనివాసులు, కల్వకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో పెద్ద ఎత్తున వనమహోత్సవం

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 13)

వనం-మనం కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నారు. నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్ శోధన్ నగర్ లో వనం-మనం కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ చెట్లు నాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ వనం-మనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. దాతల సహకారంతో గ్రీనరీ డివిజన్ గా చేసుకుంటామని నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేంద్ర ప్రసాద్, అశోక్, హరి, రాఘవరెడ్డి, రామ్మోహన్, వినోద్, అనిల్, రియాజ్, బషీర్, విష్ణు ప్రియ,గౌస్ భాషా, మహేష్, అహమద్, రియాజ్, మైను, కరిముల్లా, అబిదా, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ వెలుగు వార్తకు స్పందన

## రోడ్డుకిరువైపులా చెట్లను తొలగించిన ఆర్అండ్‌బీ అధికారులు





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 13)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సూళ్లూరుపేట నుంచి కోటకు వెళ్లే మార్గ మధ్యలో ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా చెట్లు ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండటం గమనించి షణ్ముఖ వెలుగు దినపత్రికలో కథనం ప్రచురించారు. షణ్ముఖ వెలుగు కథనానికి ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. అదే విధంగా ఈ మార్గం గుండా నిత్యం వెళ్లే ఆర్టీసీ బస్సులు, కంపెనీ బస్సులు, ఆటోలు, బైకుల వాహనదారులు షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యానికి, ఆర్ అండ్ బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరాయకొండ మండల విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 13)

సింగరాయకొండ మండలం మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతి శ్రీనివాసులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు ఈనెల 5వ తేదీన ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు అందులో భాగంగా ఏపీపీ యుఎస్ఎమ్ఏ సింగరాయకొండ పరిధిలోని ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ తరపున శుక్రవారం నాడు ఎంఈఓ శ్రీనివాసరావుని ఘనంగా ఉపాధ్యాయులు సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సాటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసే విధముగా కత్తి శ్రీనివాసరావు విద్య నేర్పే విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించి పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠాలు నేర్పిస్తున్న విషయంపై విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆయన్ను అభినందిస్తున్నారు అలాగే నేటి బాలలే రేపటి పౌరుడిగా తీర్చిదిద్దే విధంగా శ్రీనివాసరావు విద్యారంగంలో ఆయన సేవలు పిల్లలకు ఎంతో ఉపయోగప డుతున్నాయని , ప్రజానీకం చెప్పుకుంటున్నారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు అలాగే నూతనంగా సింగరాయకొండ మండల విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యావత్ టీచర్స్ ప్రతి ఒక్కరు పేరుపేరునా ఎంఈఓ శ్రీనివాసరావు పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గీతం చైతన్య నవోదయ వివేకానంద స్మార్ట్ జెన్ లోటస్ స్కూల్ యాజమాన్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని మండల విద్యాశాఖ అధికారి కత్తి శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయుడు జిల్లాలో ప్రథమ స్థానంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు ప్రతి ఒక్కరూ సాటి ఉపాధ్యాయులు ఆయన పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక చవితి

### 6వ రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో పట్టణ ప్రముఖులు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 13)

శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో వెలసి ఉన్న శ్రీ,జ్ఞాన సిద్ధి వినాయక స్వామి వారి ఆలయం చాలా కాలంగా ప్రసిద్ధి చెందినది, నిత్యకైంకరర్యాలతో ఆలయ పూజారి వారితో విశేష పూజలు అందుకుంటున్నట్టువంటి నేపద్యంలో 6 వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీకాళహస్తి డీఎస్పీ కె నరసింహామూర్తి, వ్యవసాయ



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తెలుగుదనం ఉట్టిపడే రీతిలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళాకారుల నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం కళాకారులను అభినందిస్తూ వారికి ప్రోత్సాహమైన బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గుర్రప్పశెట్టి, శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ సభ్యులు బాలు ఢిల్లీ బాబు, ఎస్పీ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కిషోర్, మధు, వరదరాజులు, కుప్పయ్య వివేక్ మహేష్, యంపి సీను, రాకేష్, నవీన్, మైనంపాటి సుధ, మణికంఠ, ధన, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా అభివృద్ధి చేసిన సీఎం

### నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 13)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ,బీజేపీ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి అని అన్నారు. కార్య క్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, షఫీ, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, ఓబీసి జిల్లా కార్యవర్గ సభ్యులు వీర చక్రము, టౌన్ జనరల్ సెక్రటరీ రామ కృష్ణ బీజేపీ నాయకులు డి చిన్న మస్తాన్, గురు భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణానది బోర్డును నెల్లూరు జిల్లాలో, అమరావతిలో ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర ప్రజా రైతు సంక్షేమ సంఘం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 13)

కృష్ణానది బోర్డును రాయలసీమ జిల్లాలైన నెల్లూరులో కానీ, అమరావతిలో గాని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజా రైతు సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ నది జనాల గురించి ఆంధ్రకు హక్కు కలిగిన నీటిని ఏ స్థాయిలో వినియోగించుకుంటున్నారు పర్యవేక్షించే కృష్ణానది జలాల బోర్డు కార్యాలయము రైతులకు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రాంతం లో రాయలసీమ జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కృష్ణాజిల్లాలో మాత్రమే కృష్ణ బోర్డు కార్యాలయము ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం అనాలోచితంగా కృష్ణ బోర్డు కార్యాలయాన్ని వైజాగ్ లో ఏర్పాటు చేయటం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అలా ఏర్పాటు చేయడం వల్ల ఈ బోర్డు కార్యాలయం రైతులకి ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరాలోచించి రైతులు ఈ బోర్డును రాయలసీమ జిల్లాలైనటువంటి నెల్లూరులో కానీ అమరావతిలో గాని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు పి రేణుకరెడ్డి, ఉపాధ్యక్షుడు జి.విజయబాబు, సంయుక్త కార్యదర్శి జి రాజేష్, ప్రధాన కార్యదర్శి ఏ శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి ఎం భీమేశ్వర్‌రెడ్డి, ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

### భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్

### శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన కిసాన్ మోర్చా నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 13)

రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని అలాంటి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 40,000 ఎకరాలు రైతులు వరి పంట సాగు చేశారన్నారు. కాగా నారు వేసినప్పటినుంచి విభిన్న విభిన్న కారణాలతో వాతావరణ పరిస్థితులు అనుకూలం లేక మరి కొన్ని కారణాలతో దిగుబడి అమాంతం పడిపోయింది అన్నారు. తొలిత ప్రభుత్వం పుట్టి 23 వేల రూపాయలకు కొనుగోలు చేస్తామని చెప్పి అమాంతరం రూ.6000లు తగ్గించడం ఏమిటని వారు ప్రశ్నించారు. కనీసం ప్రభుత్వ ఎంఎస్పి క్వింటా ధర రూ.2,208 కూడా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కౌలు రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్యల శరణం అంటూ పొలాల వద్ద రోదిస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పొట్టి దాన్యం రూ.22,000 కొనే విధంగా రైస్ మిల్లులకు ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమశిలా జలాశయంలో 50 టీఎంసీలు నీరు నిలవ ఉన్నందున అయ్యే బి సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోని ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నారు. ఇరిగేషన్ కాలువలన్నీ గుర్రపు డెక్క తో పిచ్చి మొక్కలతో కూడుకొని పోయి ఉన్నాయని వాటిని మరమ్మత్తులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ నాయకుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, వేమారెడ్డి సురేందర్‌రెడ్డి, మిడతల రమేష్‌రెడ్డితో పాటు పలువురు కిసాన్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాధ్‌ను కలిసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 13)

మార్కాపురం సబ్ కలెక్టర్‌గా నూతనంగా త్రివినాథ్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సబ్ కలెక్టర్‌ను ప్రకాశం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి పఠాన్ ఇబ్రహీం, బొంతల హరికృష్ణ, ఆలంపల్లి వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకం కలిసారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు.

## పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 13)

పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని సాయిబాబా థియేటర్ పరిసర ప్రాంత ప్రజలు ఫిర్యాదు మేరకు పర్యటించి ప్రజల ఫిర్యాదును తెలుసుకోగా వార్డులో గత కొన్ని రోజుల నుండి చెత్త చెదారముతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయగా చెత్తా చెదారాన్ని తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా థియేటర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ ప్రాంతాన్ని తీసివేసి త్వరలో చెత్తబుట్టలు ఏర్పాటు చేయుటకు కమిషనర్ ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.పారిశుద్ధ్యం లోపిస్తే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పారిశుధ్య శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, అరుణోదర్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## భూ వివాదంలో వృద్ధురాలిపై బీఎస్పీ నాయకుడు దాడి





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 13)

కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం స్థానిక హెడ్ క్వార్టర్ లో తాతపూడి ప్రపేనా(60) అనే వృద్ధురాలు 112/3 గల సర్వే నంబర్లు తాతపూడి చిన్న సోమయ్య కుమారుడు పేరుతో ఉన్న గల భూమి దావీదు పెద్ద కోడలు అయిన ఆ భూమిపైకి సర్వే చేయించుకోవటానికి వెళితే బీఎస్పీ నాయకుడు తాతపూడి ప్రభుదాసు తాతపూడి ఝాన్సీ మాకు మా మామ పేరు మీద ఈ భూమి ఉంది. కనుక నేను వచ్చినాను నా భూమి నాకు ఇవ్వమని అడగగా నీకు ఎక్కడున్నాదని తాతపూడి ప్రభుదాసు ఆ వృద్ధురాలని నెట్టివేశారు. స్థానికులు కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమెని పరామర్శించడానికి కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి రావినూతల కోటయ్య మాదిగ , కనిగిరి ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి జేపీ రాజు మాదిగ, కనిగిరి మండల టౌన్ అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ, వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ, కుమ్మరి కుంట రాజు మాదిగ, ఆ వృద్ధురాలిని పరామర్శించి సమస్య ఏవిధంగా వచ్చిందని, అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఒకే సామాజిక వర్గం మధ్యలో సమస్య జరిగితే ఇరువురిని కూర్చోబెట్టి సా సామరస్యంగా సమస్యను పరిష్కరించాలే కానీ ఒక్కరికే వత్తాసు పలికి ఆ వృద్ధురాలిని నెట్టి వేయటం ఇది ఏ మాత్రం సబాబ్ కాదని వారన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోన బర్నబాస్ మాదిగ, జుటికే డానియల్ మాదిగ, తాతపూడి నాని మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు ఆమెను పరామర్శించారు.



# ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 13)

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పరామర్శించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం చీరాల మండలంలోని విజయ లక్ష్మి పురం గ్రామ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పి చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్, చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, నీటిపారుదల శాఖ ఏ.ఇ పురుషోత్తం, సెబ్ సిఐ కర్ణ, చీరాల రూరల్ ఎస్సై శివకుమార్ లతో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలోని స్ట్రైట్ కట్ కాలువ, మోడల్ స్కూల్ దగ్గరలో ఇటీవల అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పటిష్ట నిఘా ఉంచాలని, 24/7 పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన స్టాక్ పాయింట్లలో నిబంధనల మేరకు ఇసుక లోడ్ చేసుకొని తగిన రసీదులతో రవాణా చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణా తవ్వకాలను కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం తెలిసిన యెడల వెంటనే రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఆ ప్రదేశానికి తక్షణం చెరుకోవాలన్నారు. అక్రమ తవ్వకాలు రవాణాకు పాల్పడుతున్న వారిపై నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# వరద బాధితులకు అండగా ప్రకాశం సిపిఐ

### రూ.5 లక్షల విలువైన సామాగ్రి విజయవాడలో పంపిణి



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 13)

సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సుమారు రూ.5 లక్షలు విలువచేసే బియ్యం, నూనె దుప్పటి కండువా తదితరు సామాన్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్త విజయవాడ వరద బాధితులకు గత వారం రోజులుగా నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన నిధిని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ నేతృత్వంలో విజయవాడ తరలించడం జరిగింది. శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, జిల్లా ఇన్ ఛార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జులు ఈశ్వరయ్య. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బుడమేరు వరద కారణంగా విజయవాడ నగరం అతలాకుతల మైందన్నారు. ప్రజల ఆస్తులు పూర్తిగా వరదలో కొట్టుకుపోయాయన్నారు. ప్రజలు కట్టుబట్టలతో మిగిలారన్నారు. తినటానికి తిండి లేక, తాగటానికి నీరు లేక, కట్టుకోవడానికి బట్టలు లేక, ప్రజలు బురద నీటిలో దోమలతో సహజీవనం చేయలేక అల్లాడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దాతలు స్పందించి సాయమందించేందుకు ముందుకు వచ్చినప్పటికీ అవి పూర్తిస్థాయిలో అందలేద న్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరద సాయం తక్షణమే అందించడం మానివేసి, కేవలం లెక్కలు వేసేందుకే పరిమితమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వం కోల్పోయిన వరద బాధితులకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సాయం అందించడంలో సిపిఐ ముందు వరుస లో ఉందన్నారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యకర్తలు నిధి ఉత్సాహంగా సేకరించడమే కాకుండా, సకాలంలో ఆదుకోవడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పివిఆర్ చౌదరి, వై. రవీంద్రబాబు,కే వీరా రెడ్డి, సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు. ఎంఏ సాలార్, శ్రీరామ్ శ్రీనివాసరావు.ఎం. విజయ, ఆర్.లక్ష్మి . బి.రామయ్య. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్,సురేష్, ఇస్లాం, స్థాలిన్, విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, చిడితోటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులను ఆదుకోవడం అందరి బాధ్యత

### కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 13)

వరద బాధితుల సహాయనిధికి కనిగిరికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ షేక్ ముస్తాక్ రూ.20 వేలు నగదును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత అందరిపై ఉందని, ఇప్పటికే కనిగిరి ప్రాంత వాసులు వరద బాధితుల కోసం అనేక రకాలుగా సహాయం చేశారని ముస్తాక్ ముందుకు వచ్చి ఇలా నగదు అందజేయటం హర్షణీయనని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ గయాజ్ భాషా, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వర్తించకపోతే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 13)

అంగన్వాడి కేంద్రాలల్లో చిన్నపిల్లలకు నాణ్యమైన విద్య పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణములోని బోయపాలెం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం భోజన నమోదు టైం టేబుల్ భోజనం మెనూ ఫుడ్ స్టాకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు నాణ్యతను స్వయంగా పరిశీలించి, ప్రీ స్కూల్ పిల్లలు హాజరు పట్టిక తనిఖీ చేయగా హాజరు పట్టికలో పదిమంది పిల్లలు నమోదు చేయబడింది. నలుగురు మాత్రమే వచ్చారు. అంగన్ వాడి కేంద్రానికి రాని పిల్లలు ఎక్కడ అని ప్రశ్నించారు. అలాగే గర్భిణీలు బాలింతలు హాజరు రికార్డ్స్ తనిఖీ సేసి పిల్లలు సంఖ్య అంగన్వాడి కేంద్రంలో పెంచాలని కఠినంగా అంగన్వాడి టీచర్ కు హెచ్చరించారు.పిల్లలకు పెట్టే ఆహార నాణ్యతను పరిశీలించి అసంతృప్తిగా ఉందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు ఆహారము అందించాలని ఆయాకు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పప్పులు నూనె గుడ్లు, ఖర్జూరాలు బాలామృతం తదితర ఆహార పదార్థాలు సక్రమంగా అందించక పోతే సహించేది లేదన్నారు. అంగన్వాడి కేంద్రంలో టీచర్ సమయపాలన పాటిస్తూ చిన్నపిల్లల పట్ల ప్రేమాను రాగాలతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించకపోతే ప్రభుత్వ ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**
**యల్లాయపాలెం నుంచి నెల్లూరుకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**ప్రజలకు బస్సు సర్వీస్ ఎంతో ఉపయోగకరం**
**సీతారాం ఏచూరి మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**








**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 13)**

యల్లాయపాలెం ప్రజలు నూతన బస్సు సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామ ప్రజల సదుపాయార్థం నూతన బస్సు సర్వీస్‌ను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి గ్రామస్థులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం యల్లాయపాలెం నుంచి నెల్లూరుకు నూతన బస్సు సర్వీసును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన గెలుపులో కీలక పాత్ర పోషించిన యల్లాయపాళెం గ్రామవాసులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత తొమ్మిదేళ్లుగా యల్లాయపాళెం గ్రామం నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దాంతో గ్రామస్థులు ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఆటోల్లో ప్రయాణం చేయాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును ప్రారంభించినట్లు వివరించారు. మహిళల అభ్యుదయానికి పెద్దపీట వేసే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్న తరుణంలో గ్రామంలోని మహిళలకు ఆర్టీసీ బస్సు ఉపయోగపడుతుందన్నారు. ఈ నెల 14 శనివారం నిరుద్యోగ యువత కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్‌లో జాబ్‌మేళా నిర్వహి స్తున్నామన్నారు. జాబ్ మేళాలో కోవూరు నియోజకవర్గ యువతకే తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. యల్లాయపాళెం గ్రామంలో చదువుకుని ఉద్యోగాలు రాని యువకులు ఎవరైనా ఉంటే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే పింక్ బస్ త్వరలోనే మీ మండలానికి వస్తుందని, మహిళలు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నాయకులు విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని, ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సీపీఎం ముఖ్య నాయకులు సీతారాం ఏచూరి గారి మృతికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేతు వెంకటరమణారెడ్డి, ఏకొళ్ళు వంశీధర్ రెడ్డి, గరికిపాటి రాజేంద్ర, బొడుగు శ్రీనివాసులు, భూలోకం విజయ్ కుమార్, మదన్ మోహన్, బిజెపి నాయకులు మాల్యాద్రి, రామిరెడ్డి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.25 వేలు పలికిన వినాయకుని లడ్డూ







**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 13)**

మద్దిపాడు మండలం పేదకొత్తపల్లి అంజయ్యనగర్ కాలనీలో రెడ్ స్టార్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏడు రోజులు పూజలు అందుకొని ఈ రోజు కొత్తపట్నం నిమజ్జనానికి బయలుదేరింది. గణేష్‌ను వద్ద లడ్డు వేలంపాట పాడడానికి గ్రామస్తులు ఆసక్తి చూపించారు. రూ.25 వేలకు మద్దులూరి శ్రీనివాసరావు ఆయన సతీమణి అంజలి లడ్డును కైవసం చేసుకున్నారు. గణేష్‌ను ఊరేగింపులో చిన్న పెద్ద మహిళ తేడా లేకుండా సంతోషంగా డాన్సులు వేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 13)**

హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గృహంలో శుక్రవారం సత్యనారాయణ స్వామి వ్రతము పూజా కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి, కనిగిరి టీడీపీ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## వి ఫ్యాషన్స్ ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 13)**

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వి ఫ్యాషన్స్ ను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఫ్యాషన్స్ మంచి లాభాలతో ప్రజల మన్ననలు పొందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 200 లీటర్ల నాటుసారా ధ్వంసం

### 20 లీటర్ల నాటుసారా స్వాధీనం




**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 13)**

గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ సగిలేరు వాగు ప్రాంతంలోని అడవిలో నాటుసారా కాస్తున్న బత్తుల రామయ్య, షేక్ బచ్చా సాబ్ ల వద్ద నాటుసారా తయారీ కోసం ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, వారి నుండి 20లీటర్ల నాటు సారా స్వాదీనం చేసుకొని వారిపై కేసునమోదు చేసినట్లు గిద్దలూరు అర్బన్ సీఐ కే సురేష్ తెలిపారు.

## అధికారం దక్క లేదని అక్కసుతోనే జగన్ భారీ కుట్రకు తెగింపు

### యాగంటి




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 13)**

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం దక్కలేదనే అక్కసుతోనే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై కక్షగట్టి పగ తీర్చుకునేలా బోట్లతో ఢీ కొట్టి బ్యారేజీని కూల్చేందుకు కుట్రపన్నాడని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధాప్య వయసులో కూడా తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారగణంతో వరద బాధితులను ఆదుకున్నారన్నారు. లక్షలాదిమందిని జల సమాధి చేసేందుకు 50 టన్నుల బరువైన 3 బోట్లను వరద నీటిలో వదిలి బ్యారేజీని కూల్చేందుకు జగన్ ఆలోచనలు దుర్మార్గం అన్నారు. మచ్చలేని చంద్రబాబుపై బురదజల్లేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పురోగతి జరుగలేదన్నారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో బుడమేరు కాలువ మరమ్మత్తులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తే, ఆ టెండర్లను జగన్ ఎందుకు రద్దు చేశాడో సమాధానం చెప్పాలన్నారు. బుడమేరు భారీ వరద ఉద్ధృతికి కారణం జగన్ తప్పిదమేనన్నారు. ఉద్దేశపూర్వకంగానే బోట్లను వరదనీటిలో వదిలారని అధికారుల విచారణలో తేటతెలమైందన్నారు. అప్పుడు బాబాయ్‌ని చంపి గుండెపోటుగా చూపించారని, ఇప్పుడు బ్యారేజీని బోట్లతో ఢీకొట్టించి ప్రమాదంగా చిత్రీకరించడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. భారీ విపత్తుతో విజయవాడ ప్రజలంతా అల్లాడుతుంటే ప్రభుత్వానికి సహకరించి ప్రజలను ఆదుకోవాల్సిన జగన్, వంద తప్పులు చేసి జైళ్ళపాలైన తన పార్టీ నేతల వద్దకు వెళ్లి, ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం చంద్రబాబుపై విమర్శలు చేయడం హేయమన్నారు. ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చుకోవాలన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా నరకం చూసారని, జగన్ చేసే కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది స్వేచ్ఛ, సంక్షేమం, అభివృద్ధి అని, అది సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ప్రజలు నమ్మి విశ్వాసంతో ఉన్నారన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో అధికారం ఇచ్చిన ప్రజలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించిన ముఖ్యమంత్రిని ఒక్క జగన్ నే చూశానన్నారు. ప్రజాస్వామ్యంలో కుట్ర, కక్ష సాధింపు రాజకీయాలకు తావుండదని, విషయాన్ని జగన్ తెలుసుసుకోవాలని హితవు పలికారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com